ఎమ్మెల్యే బేబీనాయనని కలిసిన ఏఎంసీ చైర్మన్ నర్సుపల్లి వెంకటనాయుడు

విశాలాంధ్ర - బొబ్బిలి : రాష్ట్ర ప్రభుత్వం గత వారం ఏఎంసీ చైర్మన్లను నామినేట్ చేస్తూ ఉత్తర్వులు జారీచేసింది. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా తెర్లాం మండలం టీడీపీ అధ్యక్షులు నర్సుపల్లి వెంకటనాయుడుని నియ మించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన)ని ఏఎంసీ చైర్మన్ నర్సుపల్లి వెంకటనాయుడు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నర్సుపల్లి వెంకటనాయుడు గారుని ఎమ్మెల్యే బేబీనాయన దుశ్శాలువాతో సత్కరించారు.

రెడ్‌క్రాస్‌లో ప్లేట్‌లెట్స్ కాంపోనెంట్ యూనిట్ ప్రారంభం

- రక్తదానానికి ముందుకు రావాలని మంత్రి కొండపల్లి పిలుపు

- రెడ్‌క్రాస్ ద్వారా అందుబాటులో మరిన్ని సేవలు

విశాలాంధ్ర - విజయనగరం : స్థానిక రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంకులో ప్లేట్‌లెట్స్ కాంపోనెంట్ యూనిట్ ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. బ్లడ్‌బ్యాంకును ఆధునీకరించి, సిఎస్‌ఆర్ నిధులు రూ.76.01 లక్షలతో ఏర్పాటు చేసిన ప్లేట్‌లెట్స్ యూనిట్‌తో బాటు, ఎస్‌డిపి యూనిట్‌ను కూడా రాష్ట్ర ఎంఎస్‌ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, ఎంఎల్‌ఏ అదితి విజయలక్ష్మి గజపతిరాజుతో కలిసి సోమవారం ప్రారంభించారు. పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఈ నిధులను రెడ్‌క్రాస్‌కు సమకూర్చింది. రెడ్‌క్రాస్ అందిస్తున్న సేవలను మంత్రి తెలుసుకున్నారు. బ్లడ్‌బ్యాంకులో ఉన్న ఆధునిక యంత్రసామగ్రిని మంత్రి ఆసక్తిగా పరిశీలించారు. వాటి పనితీరును తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ, రెడ్ క్రాస్ సేవలను ప్రశంసించారు. ప్రపంచవ్యాప్తంగా రెడ్‌క్రాస్ విశేషమైన సేవలను అందిస్తోందని కొనియాడారు. అవసరమైన వారికి రక్తాన్ని అందించడంతోపాటు, లైవ్ డోనర్స్‌ను సమకూర్చడం తదితర అనేక రకాల విశిష్ట సేవలను కూడా రెడ్‌క్రాస్ నిర్వర్తిస్తోందని చెప్పారు. కాంపోనెంట్ యూనిట్ ద్వారా ఉమ్మడి జిల్లాలకు పూర్తి రక్తంతోపాటు, ప్యాకెడ్ రెడ్ బ్లడ్‌సెల్స్, ఫ్రెష్ ఫ్రోజెన్ ప్లాస్మా, ప్లేట్లెట్స్, క్రయోప్రెసిపిరేట్, సింగల్ డోనర్ ప్లేట్‌లెట్స్ కూడా అందించడం జరుగుతుందని తెలిపారు. రెడ్‌క్రాస్‌లో పనిచేస్తున్న వారు కూడా సేవాగుణంతో తమ విధులను నిర్వర్తిస్తున్నారని అభినందించారు. మరిన్ని రక్తదాన శిబిరాలను నిర్వహించి, జిల్లాలో రక్తం కొరతను నివారించేందుకు కృషి చేయాలని కోరారు. రక్తదానంపై పట్టణాల్లో కొంతమేరకు అవగాహన ఉందని, గ్రామీణ ప్రాంతాల్లో కూడా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఆరోగ్యవంతులంతా ప్రతీ మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చునని సూచించారు. యువత పెద్ద ఎత్తున రక్తదానానికి ముందుకు రావాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఎండ్‌హెచ్‌ఓ డాక్టర్ ఎస్.జీవనరాణి, డిప్యూటీ డిటిఓ డాక్టర్ కె.రాణి, సైనిక సంక్షేమాధికారి మజ్జి కృష్ణారావు, రెడ్‌క్రాస్ ఛైర్మన్ కెఆర్‌డి ప్రసాదరావు, కార్యదర్శి కె.సత్యం, ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జెసి నాయుడు, జిల్లా ప్రతినిధులు డాక్టర్ అశోక్, డాక్టర్ వెంకట్, డాక్టర్ లెంక శ్రీనివాస్, ఖాదర్ వలీబాబా దర్గా పీఠాధిపతి డాక్టర్ ఎండి ఖలీలుల్లా షరీఫ్, టిడిపి సినీయర్ నాయకులు పిల్లా విజయకుమార్, రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు కంది వెంకటరమణ, పొగురి విశ్వేశ్వర్రావు, ఎస్‌ఎస్ ఎస్ ఎస్ విఆర్‌ఎం.రాజు, డాక్టర్ వేణుగోపాలరెడ్డి, డి.సూర్యారావు, ఎస్.కోట్ బ్రాంచ్ ఛైర్మన్ డాక్టర్ ఎం.వరలక్ష్మి, డాక్టర్ నవీన్, ఇంకా రెడ్ క్రాస్ ప్రతినిధులు శివకుమార్, బొడ్డేపల్లి రామకృష్ణ, సత్యం, రాము, టి.బాలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు రక్తదానం చేశారు.

ఆక్రమణలు తొలగింపు

విశాలాంధ్ర - తెర్లాం : మండలంలో తాసిల్దార్ హేమంత్ కుమార్ మేరకు కుసుమూరు గ్రామంలో సర్వే నెంబర్ 132లో ఒకట్లులో స్మశానములో ఉన్న ఆక్రమణలను తొలగించి బోర్డు పెట్టడం జరిగింది ఒక ప్రకటనలో ఆర్ఐ కృష్ణమూర్తి తెలిపారు తనతో పాటు ఆ గ్రామ పెద్దలు పలువురు పాల్గొన్నారు.

వైసీపీ నుంచి టీడీపీలో పలువురు చేరిక

విశాలాంధ్ర - విజయనగరం ఫోర్ట్ : విజయనగరం టీడీపీ పార్టీ కార్యాలయం లో 34వ డివిజన్ కు సంబంధించి వైస్సార్సీపీ పార్టీ నుండి పెద్ద ఎత్తున మహిళా కార్యకర్తలు సోమవారం స్థానిక శాసన సభ్యులు అధితి గజపతిరాజు అధ్యక్షతన, విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు సమక్షంలో టీడీపీ లోకి 120 కుటుంబాలను కండువా వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అదితి గజపతి రాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు పరిపాలన, విధానాలు నచ్చి పార్టీలో జాయిన్ అవ్వుతున్న వారికి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఎన్టీఆర్ నాటి నుండి దేశం లో మహిళలకు అన్నీ రంగాల్లో ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్న ఏకైక పార్టీ తెలుగుదేశంఅని తెలియజశారు.

పోక్సో చట్టంపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - నెల్లిమర్ల : స్థానిక కస్తుర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో జిల్లా న్యాయసేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన విజయనగరం మహిళా కోర్టు న్యాయ మూర్తి ఎస్.పద్మావతి విద్యార్థినులకు పోక్సో తదితర చట్టాలపై అవగాహన కల్పించారు. న్యాయమూర్తి మాట్లాడుతూ బాలికలు చాలా జాగ్రత్తగా ఉండాలని, ఎవరైనా అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తిస్తే ముందుగా తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు. బాలికల రక్షణ కోసం 2012లో పోక్సో చట్టం చేశారని చెప్పారు. బాలల హక్కులను కాపాడడానికి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఎప్పుడూ ముందుంటుందని తెలియజేశారు. 18 ఏళ్లలోపు బాల, బాలికలపై ఎవరైనా అనుచితంగా ప్రవర్తిస్తే వారికి చట్టపరంగా కఠిన శిక్షలు తప్పవన్నారు. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, తల్లిదండ్రులు, ఉపాధ్యా యులతో గౌరవంగా మెలగాలని, నైతిక విలువలు అలవరచు కోవాలని సూచించారు. పాఠశాల దశ లోనే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటి సాధనకు కృషి చేయాలని చెప్పారు. బాలల హక్కుల ఫోరం జిల్లా కన్వీనర్ పి. చిట్టయ్య, ఛైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ ఎస్.చిట్టిబాబు, ఎస్ఐ బి.గణేష్, కేజీబీవీ ఎస్ బి.ఉమ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ స్థాయి అవార్డు పొందిన వేణుగోపాల్ మాస్టారుకు సత్కారం

విశాలాంధ్ర - రాజాం : కంచరాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు పండూరి వేణుగోపాల్ తీసిన సైన్స్ ఫోటోకు జాతీయస్థాయిలో ప్రథమ బహుమతి లభించిన సందర్భంగా వికాస తరంగిణి సెంట్రల్ కమిటీ అధ్యక్షులు టిటివి రమణమూర్తి, వికాస తరంగిణి సభ్యులు యోగ సాధకులు చిరు సత్కారం చేసి వేణుగోపాల్ మాస్టారు సాధించిన విజయాలను కొనియాడారు. పూణే ఫెర్గుసన్ కాలేజీలో జనవరి 11. 12 తేదీల్లో నేషనల్ సైన్స్ ఫెస్టివల్ లో సైన్స్ ఇన్ ఫోకస్ ఫోటో ప్రదర్శన జరిగింది. ఇందులో పలు కాంతి ధర్మాలపై ప్రయోగం చేస్తూ ఒకే ఫ్రేమ్ లో బహుళ కాంతి ధర్మాల మేలవింపు చిత్రాన్ని ప్రదర్శించారు. 30 ఫోటోలు జాతీయ స్థాయికి ఎంపిక కాగా తన ఫోటోకు జాతీయ బహుమతి వచ్చినది. ఇంతటి విజయం సాధించిన వేణుగోపాల్ మాస్టారు కు అభినందనలు తెలియజేస్తూ మరిన్ని విజయాలు జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావాలని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో గడే.అప్పలనాయుడు. పెంకి.చైతన్య కుమార్, మురపాక.గణేష్, ఆర్.బి రావు, దువ్వ.గోపాలరావు, పల్లా నారాయణరావు, అప్పారావు, రామారావు తదితరులు యోగ సాధకులు పాల్గొన్నారు.

ఫ్రెండ్స్ బ్యాడ్మింటన్ ఆధ్వర్యంలో చిన్నారులకు టోర్నమెంట్

విశాలాంధ్ర - శృంగవరపుకోట రూరల్ : శృంగవరపుకోట ఫ్రెండ్స్ రిక్రియేషన్ క్లబ్ ఆవరణలో ఫ్రెండ్స్ బ్యాడ్మింటన్ అకాడమీలో శిక్షణ పొందుతున్న బ్యాడ్మింటన్ క్రీడాకారుల మధ్య పోటీలు ఉత్సాహంగా, రసవత్తరంగా సాగాయి సబ్ జూనియర్ విభాగంలో పి.దన్విర్ ప్రథమ, బి. మోక్షిత ద్వితీయ, జూనియర్ విభాగంలో పి. నేహా ప్రథమ, ఎల్.మౌనిష్ ద్వితీయ, హనీష్ తృతీయ, బాలికల విభాగంలో సిహెచ్. లేఖ్య ప్రథమ, పి.జస్మిత ద్వితీయ, సీనియర్ విభాగంలో సింగిల్స్ పి భార్గవ్ సూర్య ప్రథమ, సిహెచ్ సూరజ్ ప్రీతం ద్వితీయ, పి.లలిత్ ఫణి చంద్ర తృతీయ, డబుల్స్ విభాగంలో పి భార్గవ్ సూర్య ఎస్ పాల్ సుధాకర్ జంట ప్రథమ, సిహెచ్ సూరజ్ ప్రీతం జె. కుశాల్ కుమార్ ద్వితీయ స్థానాలు సాధించారు వీరికి మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు ఎమ్మెల్సీ శ్రీ ఇందుకు రఘురాజు, ఏ. ఎస్. వెంకట్రావు, డాక్టర్ ఎస్ వి సత్య శేఖర్ చేతులు మీదుగా బహుమతి ప్రధానోత్సవం జరుగుతుందని చీఫ్ కోచ్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు తెలిపారు.

అంబేద్కర్ సేవా రత్న అవార్డు అందుకున్న గిద్దాడ

విశాలాంధ్ర - గజపతినగరం : 2025 సంవత్సరంలో గాను ఉగాది పురస్కారాలులో భాగంగా అంబేద్కర్ సేవారత్న అవార్డును సోమవారం ప్రకాశం జిల్లా ఒంగోలు లో గజపతి నగరం న్యాయవాది గిద్దాడ సూర్యనారాయణ అందుకొన్నారు. ఈయన రాష్ట్రస్థాయి అవార్డులు పలు సేవా కార్యక్రమాలు చేయడం పట్ల అంబేద్కర్ సేవా రత్న అవార్డును కైవసం చేసుకున్నారు వీరిని పలువురు న్యాయవాదులు సేవా సంస్థలు ప్రజలు అభినందించారు.

మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన రంజాన్ పండగ

జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : జిల్లాలో రంజాన్ పండగ హిందూ - ముస్లిం సోదరుల మధ్య సోదర భావం పెల్లుబికి, పండగలో ఎటువంటి మత విద్వేషాలు, సంఘర్షలు, అల్లర్లు జరగకుండా రంజాన్ పండగ ప్రశాంతయుతంగా ముగిసినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - జిల్లాలో రంజాన్ పర్వదినాన జిల్లాలో ఎటువంటిమత ఘర్షణలు తలెత్తకుండా జిల్లా పోలీసుశాఖ చేపట్టిన ముందస్తు భద్రత చర్యలు సత్ఫలితాలిచ్చాయని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు. రంజాన్ పర్వదినాన్ని దృష్టిలో పెట్టుకొని జిల్లా వ్యాప్తంగా అన్ని మసీదుల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు, భద్రత ఏర్పాట్లును సంబంధిత పోలీసు అధికారులు డ్రోన్స్ తో పర్యవేక్షించారన్నారు. మసీదుల వద్ద ప్రార్ధనలకు విచ్చేసిన ముస్లిం సోదరులకు హిందూ సోదరులు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ, మత సామరస్యానికి ప్రతీకగా నిలిచారన్నారు. కొన్ని మసీదుల వద్ద హిందువులు, ముస్లింలు సోదర భావంతో ఒకరినొకరు అలింగనం చేసుకొని, శుభాకాంక్షలు తెలుపుకొన్నారన్నారు. పట్టణంలో ముఖ్యమైన మసీదుల వద్ద డ్రోన్స్ తో నిఘా ఏర్పాటు చేసి, ప్రార్ధనలకు వచ్చే ముస్లిం సోదరుల వాహనాల వలన ఎటువంటి ట్రాఫిక్కు ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు చర్యలు చేపట్టారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. భారత దేశం విభిన్న సంస్కృతుల సమ్మేళనమని, రంజాన్ పండగ రోజున హిందూ - ముస్లిం సోదరులు ఒకరి సంస్కృతిని ఒకరు గౌరవించుకొంటూ, శుభాకాంక్షలు తెలుపుకొంటూ మతసామరస్యానికి ప్రతీకగా నిలిచారన్నారు. రంజాన్ ముస్లింల పవిత్రమైన మాసమని, ప్రతీ రోజూ ఉపవాస దీక్ష చేస్తూ, ప్రార్ధనలు చేస్తూ, ముస్లిం సోదరులు తమ దాతృత్వాన్ని చాటుకుంటారన్నారు. ఈ మాసంలో నిర్వహించే ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులు తమకు ఆప్తులైన హిందువులను ఆహ్వానించి, వారితో కలిసి భోజనం చేయడం పరస్పర ఐక్యతకు, సమాజంలో శాంతి, సహనం, ప్రేమకు నిదర్శనంగా నిలుస్తుందని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా వివిధ మసీదుల వద్ద సంబంధిత పోలీసు అధికారులు, సిఐలు భద్రత విధులు నిర్వహించగా, విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, బొబ్బిలి డిఎస్పీ జి.భవ్యరెడ్డి, చీపురుపల్లి డిఎస్పీ ఎస్.రాఘవులు బందోబస్తు, భద్రత ఏర్పాట్లును పర్యవేక్షించారు.

నూజివీడు సైడ్స్ విత్తనాలతో రైతులలో ఆనందం

విశాలాంధ్ర - విజయనగరం కంటోన్మెంట్ : మొక్కజొన్న ఎకరాకు 45 నుంచి 48 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని ధర్మవరం రైతులు ఆనందం వ్యక్తం చేశారు. నూజివీడు సీడ్స్ నిర్వాహకులు సోమవారం ఎస్. కోట మండలం ధర్మవరం గ్రామంలో వ్యవసాయ క్షేత్రంలో పలువురు రైతులతో అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా రైతులు పంట వేసేటప్పుడు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు సలహాలు ఇచ్చారు. మొక్కజొన్న విన్నర్ 8352 విత్తనం గాలికి పడిపోకుండా, తెగుళ్లను తట్టుకుంట్టుది అన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ రీజనల్మేనేజర్ రాజు కంపెనీ ప్రతినిధులు, డీలర్స్ రైతులు పాల్గొన్నారు.

నేటి దూడలే రేపటి మన పాడి సంపద : ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

విశాలాంధ్ర - లక్కవరపుకోట : నేటి దూడ పేయ్యలే రేపటి మన పాడి సంపద అని ఎస్ కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు. సోమవారం మండలంలోని మార్లా పల్లి గ్రామంలో పశుసంవర్ధక శాఖ లక్కవరపుకోట పశు వైద్యాధికారి డాక్టర్ కోరాడ గాయత్రి ఆధ్వర్యంలో లేగ దూడల ప్రదర్శన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వము పాడి పశువుల సంరక్షణను విస్మరించిందని కానీ కూటమి ప్రభుత్వము అధికారంలోకి రాగానే దృఢ సంకల్పంతో గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అశుసంవర్ధక శాఖ మంత్రి అచ్చ నాయుడు పాడి పశువుల సంరక్షణ అభివృద్ధి కొరకు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు రైతులందరూ 360 రూపాయలతో పాడిపశువుల పేరిట భీమా చేయించుకుంటే పశువులు మరణానంతరం భీమా వర్తిస్తుందని తెలిపారు పాడి పశువుల్లో పోటీ తత్వాన్ని అందించాలని లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఇందులో 78 మంది పాడి రైతులకు చెందిన తంబి పేజీలు ప్రదర్శనలో పాల్గొన్నారు జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వైవి రమణ తెలిపారు. ఇందులో ఆరోగ్యంగా సరైన సంరక్షణ వలన ప్రజలక మొదటి, రెండవ బహుమతులు అందించడం అయినదని ఆయన తెలిపారు ప్రదర్శనలో పాల్గొన్న రైతులందరికీ ప్రోత్సాహకాలు అందించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు కరెడ్ల ఈశ్వరరావు, సర్పంచ్ గోగాడ సత్యం కొత్తవలస ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ గంగాధర్ రావు, జిల్లా పశుగణ అభివృద్ధి సంస్థ పశు వైద్యులు డాక్టర్ జగదీష్, భీమాలి పశువైద్యశాల అధికారి డాక్టర్ సత్యనారాయణ, స్థానిక పశు వైద్యాధికారి డాక్టర్ గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

2న బీసీ రుణాల ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర - రాజాం : స్థానిక మండల పరిషత్ కార్యాలంలో ఏప్రిల్ నెల 2 వ తేదీ బుధవారం వివిధ కార్పొరేషన్ల ద్వారా రుణాల మంజూరు నిమిత్తం లబ్ధిదారుల ఎంపికలు జరుగునని ఎంపిడిఓ వి.శ్రీనివాసరావు తెలిపారు. ఓబి ఎంఎంఎస్ ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. దరఖాస్తు ఫారంతోపాటు ఆధార్, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు ఒరిజనల్, జిరాక్స్ కాపీలు తీసుకురావాలన్నారు. ఆగూరు, ఎం.జోగివలస, బొద్దాం, దోసరి రామినాయుడువలస, జిసిపల్లి, గడిముడిదాం, గురవాం, ఒమ్మి సచివాలయాల్లోని వారు ఉదయం 10 గంటలకు రాజయ్యపేట, సోపేరు, పెనుబాక, పొగిరి, కంచారం సచివాలయాల పరిధిలో గల లబ్ధిదారులు మధ్యాహ్నం 2 గంటలకు ఇంటర్వ్యూకు హాజరు కావాలని కోరారు. మండలానికి 83 యూనిట్లు లక్ష్యంగా నిర్దేశించారని, 50% సబ్సిడీతో బ్యాంకు రుణం ద్వారా యూనిట్లు పంపిణీ జరుగుతుందన్నారు.

రైతుల ఇబ్బందులు తీర్చేందుకు రెండు బోర్లు మంజూరు

జెడ్పీటీసీ, ఎంపీపీ, సర్పంచ్ చేతుల మీదుగా ప్రారంభం

విశాలాంధ్ర - జామి : మండల కేంద్రమైన జామిలో చాలాకాలంగా రైతులు కళ్లాలు, నివాసాలు ఉండే పలు ప్రాంతాలలో తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని తెలుసుకుని మండల పరిషత్ నిధులనుంచి రెండు చేతి బోర్లును మంజూరు చేసినట్లుగా మండల వైసీపీ అధ్యక్షుడు గొర్లె రవికుమార్ తెలిపారు. మండల పరిషత్ అధ్యక్షురాలు ఎస్.అరుణ, జెడ్‌పిటిసి గొర్లె సరయులు మండల నిధులతో ఒక్కో బోరుకు రూ.1.10లక్షలను మంజూరు చేసారన్నారు. మొత్తం రూ.2.20లక్షలతో రెండు బోర్లును వేయడం జరిగిందన్నారు. ఒకబోరును అడవిలోకి వెళ్ళే దారిలో వాక వారి కళ్ళాల సమీపంలోనూ, మరొక బోరును తమటపు వారి కళ్ళాలు వద్ద ఏర్పాటు చేసామన్నారు. ఈబోర్లును ఆదివారం ఎంపిపి అరుణ, జెడ్‌పిటిసి గొర్లె సరయు, జామి సర్పంచ్ చిప్పాడ లక్ష్మి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈబోర్లు కారణంగా ఈప్రాంతాలలో రైతులు, నివాసాలు ఉన్నవారు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారని స్థానిక నేత వాక అప్పారావు అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ నెక్కలి రమణ, వైసీపీ నేతలు చుక్క రామకృష్ణ, ఆంధ్రగోపాల కృష్ణ, తమటపు దేముడు, వాక అప్పన్నబాబు, తమటపు అప్పారావు, అచ్చంనాయుడు, వాక రమణ, వాక నరిసింగరావు తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర - జామి : మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన గొర్రెల కాపరి వారాది అప్పల కృష్ణ (44) అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఆదివారం గ్రామానికి చెందిన వారాది రమణమ్మ అంత్య క్రియలకు వెళ్ళిన కృష్ణ అనంతరం శ్మశానంలో కర్రలు దించేసి గొర్రెలను కాపల నిమిత్తం వెళ్ళి పోయారు. సోమవారం ఉదయం లక్ష్మీపురం గ్రామానికి చెందిన శిరిపురపు రామకృష్ణ అనే వ్యక్తి జాగరం గెడ్డ వద్ద కొయ్యాన వారి కళ్ళాలు వద్దకు గడ్డి సేకరణ నిమిత్తం వెళ్ళగా మృతదేహం తేలియాడుతున్న విషయాన్ని గుర్తించి ఊరిలోకి వచ్చి గ్రామస్థులకు తెలియజేసారు. వెంటనే మరణించిన వ్యక్తి వారాది అప్పలకృష్ణగా గుర్తించారు. గొర్రెల కాపలాకు వెళ్ళిన వ్యక్తి ఇలా గెడ్డలో శవమై తేలడంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. స్నానానికి దిగి ప్రమాదవశాత్తు మరణిస్తే వంటిపై టీషర్టు తీయకుండానే స్నానం చేసాడా అనేది ప్రశ్నార్థకం.. తన భర్త మృతిపై విచారణ చేయాలని మృతుని భార్య వారాది గౌరి జామి పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసును ఎస్ఐ వీరజనార్ధన్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మాదక ద్రవ్యాలకు విద్యార్థులు, యువత దూరంగా ఉండాలి

విశాలాంధ్ర - మెరకముడిదాం : జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాలతో మెరకముడిదాం మండలంలో వివిధ ప్రాంతాల్లో "సంకల్పం సంకల్ప రథం" నిలిపి, మాదక ద్రవ్యాల అనర్థాలను వివరిస్తూ, లఘు చిత్రాలను, వీడియోలను ప్రదర్శించి, మత్తు, మాదక ద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని ఎస్సై కోరారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల విద్యార్థులు భవి ష్యత్తు ఏ విధంగా నాశనం అవుతుంది, సరదాగా ప్రారంభించిన అలవాట్లు విద్యార్థుల భవిష్యత్తుపై ఏవిధంగా చెడు ప్రభావాన్ని చూపిస్తుంది అన్న విషయాలను విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వివరించారు. చాలా వరకు మాదక ద్రవ్యాల అలవాటుకు స్నేహితుల ప్రోద్బలం, ఒత్తిడి, ఉత్సుకత వంటి కారణాలతో యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతున్నారన్నారు. మత్తు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల విచక్షణ కోల్పోయి చెడు వ్యసనాలకు బానిసలుగా మారుతున్నారన్నారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన వారు వాటిని కొనుగోలు చేసేందుకు దొంగతనాలు పాల్పడి, దురదృష్టవశాత్తు చట్టం ముందు దోషులుగా మారుతున్నారన్నారు. విద్యార్థులు విద్య పైనే దృష్టి పెట్టాలని చక్కని లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని ఉన్నత స్థాయికి చేరుకునేందుకు తమ సమయాన్ని వినియోగించుకోవాలన్నారు. సోషల్ మీడియా, సెల్ ఫోన్ లకు అలవాటు పడి విలువైన సమయాన్ని పాడు చేసుకోవద్దని, ఇంటర్నెట్‌ను మంచి విషయాలు తెలుసుకునేందుకు మాత్రమే వినియోగించుకోవాలని యువతకు, విద్యార్థులకు ఎస్సై లోకేశ్ కుమార్, పిలుపునిచ్చారు.

పన్నుల వసూలు ప్రక్రియ పరిశీలన

విశాలాంధ్ర - విజయనగరం : 2024-25 ఆర్థిక సంవత్సరం ముగింపు రోజు కావడంతో సోమవారం విజయనగరం నగర పాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య నగరంలో జరుగుతున్న పన్నుల వసూలు ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. ఉదయం నుండి అనేక ప్రాంతాలలో పర్యటించి రెవెన్యూ సిబ్బంది చేస్తున్న పన్ను వసూలు ప్రక్రియను గమనించారు. అలాగే దీర్ఘకాల బకాయిలు ఉన్న కొంతమంది పన్నుదారుల వద్దకు వెళ్లి ఆర్థిక సంవత్సరం ముగింపు రోజున కచ్చితంగా బకాయి ఉన్న పన్నులు చెల్లించాల్సిందేనని పట్టుబట్టారు. దీంతో కొంతమంది చెక్కుల రూపేణా, నగదు రూపేణా పన్ను బకాయిలను అందజేశారు. అలాగే నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పన్ను వసూలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. అధిక సంఖ్యలో పన్ను చెల్లింపు దారులు ప్రత్యేక కౌంటర్ల వద్దకు చేరుకోవడంతో వారికి అవసరమైన ఏర్పాట్లను చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024- 25 ఆర్థిక సంవత్సరం ముగింపునకు చేరుకుందని అన్నారు. గత మూడు నెలలుగా రెవెన్యూ సిబ్బందిని అప్రమత్తం చేస్తూ పన్ను వసూళ్ల వేగవంతానికి శక్తి వంచన లేకుండా కృషి చేశామన్నారు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం 50% వడ్డీ మాఫీని కూడా ప్రకటించిందని అన్నారు. సకాలంలో పన్నులు చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని ప్రజలను కోరారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : సాంకేతిక పరిజ్ఞానంలో వాజీ ఛానల్ ఎల్లప్పుడూ ముందుండడం అభినందనీయమని ఏ ఆర్ ఏ ఎస్ పిజి.నాగేశ్వరరావు అన్నారు. నగరంలోని ఒక ప్రైవేట్ హెూటల్లో వాజీ ఛానల్ మేనేజింగ్ డైరెక్టర్ గణపతినీడి శ్రీనివాసరావు, చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి రవ్వా శ్రీనివాసరావు లతో కలిసి ఇంటర్నెట్ ప్రోటోకాల్ టీవీని ఈరోజు లాంఛనంగా ఆయన ప్రారంభించారు. మహా శివరాత్రి రోజున నిర్వహించే హౌసీలో విజేతలైన 20 మందికి ముఖ్య అతిథులు చేతుల మీదగా బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ వాజీ ఛానల్ మరన్ని కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. సాంకేతిక పరిజ్ఞానంతో పాటు క్రీడా పోటీలు, మహిళలకు రంగోలి పోటీలు, వినోదాత్మకమైనటువంటి హౌసి కార్యక్రమాలు వాజీ ఛానల్ నిర్వహించటం అభినందించదగ్గ విషయం అన్నారు. హౌసీలో విజేతలైన వారిని ఈ సందర్భంగా అభినందించారు. ఈ సందర్భంగా వాజి ఛానల్ మేనేజింగ్ డైరెక్టర్ గణపతినీడి శ్రీనివాసరావు మాట్లాడుతూ వాజీ ఛానల్ గత 30 సంవత్సరాల నుండి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రేక్షకుల మన్ననలు పొందుతుంది అన్నారు ..200కు పైగా హౌసి కార్యక్రమాలను నిర్వహించి అనేక బహుమతులను విజేతలకు అందజే యడం జరిగిందన్నారు. వినోదాతమైనటు వంటి కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశామన్నారు. పైడితల్లమ్మ పండగ ప్రత్యక్ష ప్రసారం మొట్టమొదటిగా తమ ఛానల్ లోనే ప్రసారం చేశామన్నారు. ఇంటర్నెట్ ప్రోటోకాల్ టీవీ ద్వారా ఉత్తరాంధ్ర ప్రేక్షకులకు సెటప్ బాక్స్ లేకుండా ఇంటర్నెట్ ద్వారా ప్రసారాలు అందజేయడానికి ముందుకు వస్తున్నామని చెప్పారు. ఐపిటివి ద్వారా ఓటిటి చానల్స్ ని కూడా అందిస్తున్నామన్నారు. సాంకేతిక పరమైన పరిజ్ఞానాన్ని మారుస్తూ ప్రేక్షకులకు మరింత చేరువ అవుతామని స్పష్టం చేశారు. పార్వతిపురం, సాలూరు, బొబ్బిలి డిస్ట్రిబ్యూటర్లు ఐపి టీవీని మరింత ముందుకు తీసుకుని వెళ్లాలని ఆకాంక్షించారు. త్వరలోనే వాజీ డిజిటల్ యాప్ ను తీసుకొని రాబోతున్నామని అన్నారు. శివరాత్రి రోజున హౌసీ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఆ కార్యక్రమంలో విజేతలైన వారిని ఈ సందర్భంగా అభినందించారు. ఈ సందర్భంగా చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి రవ్వా శ్రీనివాసరావు మాట్లాడుతూ వాజీ ప్రేక్షకులకు ఇంత మంచి కార్యక్రమాలు చేయడం అభినందించ దగ్గ విషయం అన్నారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. బహుమతులు ప్రధానానికి ముందుగా ఐ పి టీవీ డెమోను ప్రదర్శించారు. అనంతరం వాజీ డిస్ట్రిబ్యూటర్లకు మెమొంటోలను అందజేశారు. ఈ సందర్భంగా విజేతలు మాట్లాడుతూ విలువైన బహుమతులు తమకు రావడం ఆనందంగా ఉందని, సంతోషాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వాజి సిబ్బంది కేబుల్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాలకు విద్యుత్ పరికరాల వితరణ

విశాలాంధ్ర - చీపురుపల్లి : చీపురుపల్లి పట్టణంలోని శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి ఆలయంతో పాటు సుమారు 20 దేవాలయాలకు పట్టణానికి చెందిన కిల్లం శెట్టి సన్యాసిరావు (శ్రీను) తన తల్లి దండ్రులైన కిల్లం శెట్టి వెంకట రామాంజనేయులు లక్ష్మీ కుమారుల జ్ఞాపకార్థం ఆదివారం నాడు 30 వేల రూపాయల విలువచేసిన ఎల్ఈడి విద్యుత్ ట్యూబ్లైట్లను దీపాలను వితరణగా అందజేశారు. ఆలయ కమిటీ ఛైర్మన్ గవిడి నాగరాజు, ఈవో బి శ్రీనివాసరావు సమక్షంలో ఎల్ఈడి బల్బులు ట్యూబ్లైట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రతినిధులు అద్దూరి సీతాబాబు, బలగ రామారావు, సూరి కుమార్, వలి రెడ్డి రవీంద్రనాయుడు, ఎస్‌విజి శ్రీనివాసరావు, సూరి వెంకట్, కెవి సురేష్ కుమార్, కమిటీ సభ్యులు మీసాల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

పోస్కో చట్టంపై న్యాయమూర్తుల అవగాహన సదస్సు

విశాలాంధ్ర - గంట్యాడ : గంట్యాడమండలం కోటారుపల్లి కూడలి సమీపంలో గల కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో. ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ సెక్రటరీ జిల్లా లీగల్. సర్వీసెస్ అధికారిని బీహెచ్ వి.లక్ష్మీ కుమారి మరియు సీనియర్ న్యాయవాది వి. శ్రీదేవి. ప్యానల్ న్యాయవాది రామప్పడు పాఠశాలలో బాలికలకు అవగాహన కల్పించి సదస్సును నిర్వహించారు. ఈ సదస్సు సందర్భంగా పలువురు అతిథులు కూడా సంభాషించారు ఈ కార్యక్రమమునకు సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ డాక్టర్ ఏ రామారావు హాజరయ్యారు.

విశాలాంధ్ర
పేజీ : 2
విజయనగరం
మంగళవారం 1, ఏప్రిల్ 2025

ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు

విశాలాంధ్ర - రాజాం : రంజాన్ పండగను ముస్లింలు రాజాంలో సోమవారం ఘనంగా నిర్వహించు కున్నారు. నూతన దుస్తులు ధరించి మసీద్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం పరస్పరం ఆలింగనం చేసుకుని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపు కున్నారు. ఈ సందర్భంగా మత పెద్దలు రంజాన్ సందేశాన్ని జనులకు వినిపించి అందులోని మంచి విషయాలను అందరూ పాటించాలని అన్నారు. ప్రతి ఒక్కరూ మహ్మద్ ప్రవక్త చూసిన మార్గాన్ని అనుసరించాలని సూచించారు.

అక్రమ కనెక్షన్ల క్రమబద్ధీకరణపై కప్పదాటు వేస్తున్న విద్యుత్ శాఖ అధికారులు

- మండలంలో వందల సంఖ్యలో అక్రమ వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లు
- అక్రమ విద్యుత్తు కనెక్షన్ల వలన లో వోల్టేజ్ సమస్య తో మోటార్లు కాలుతున్న వైనం
- ఒక ట్రాన్స్ ఫార్మర్ మీద 20 నుండి 30 అక్రమ విద్యుత్ కనక్షన్లు
- లబోదిబోమంటున్న క్రమబద్ధీకరణ చేసి విద్యుత్ వాడుతున్న రైతాంగం

విశాలాంధ్ర - మెరకముడిదాం : మండలంలో విద్యుత్ శాఖ నిర్లక్ష్య వైఖరికి నిలువుటద్దం రైతుల పంట పొలాల్లో వేసిన బోర్ల కు కనక్షన్ రెగ్యులర్ చేయకుండా అక్రమ కనెక్షన్ దారులకు వత్తాసు పలకడం. మండలంలో వందల సంఖ్యలో ఈ అక్రమ విద్యుత్ డైరెక్ట్ టాపింగ్ జరుగుతుంది. ఇదంతా విద్యుత్ సిబ్బందికి తెలియంది కాదు. దీనికి మచ్చుతునక ఇటీవల కొండ లావేరు పంచాయితీ మధుర గ్రామమైన బాడాం లో అక్రమ విద్యుత్తు కనెక్షన్లు ఉన్నాయన్న పత్రికల కథన ప్రాప్తికి విజిలెన్స్ దాడులు జరిగాయి. అంతవరకు బాగానే ఉంది. కానీ గ్రామంలో రైతులకు సంబంధించి 20 అక్రమ అక్రమ విద్యుత్ కనెక్షన్లు సుమారుగా ఉన్నాయి. అయితే8 మంది రైతులకు మాత్రమే విజిలెన్స్ అధికారులు నోటీసులు జారీ చేశారు. మండలంలో వందల సంఖ్యల అక్రమ కనెక్షన్లు ఉన్నప్పటికీ పత్రికల్లో వచ్చిన గ్రామాల పేర్లు ప్రాప్తికి అధికారులు దాడులు చేయడం ఎంతవరకు భావ్యం అని నోటీసు బాధితులు వాపోతున్నారు. ఒకే గ్రామంలో సుమారు 20 అక్రమ విద్యుత్ కనెక్షన్లు ఉంటే, విద్యుత్ సిబ్బంది చూపించినటువంటి 8 మందికే నోటీసులు జారీ చేస్తారా? అని అక్రమ కనెక్షన్ దారులు ప్రశ్నిస్తు న్నారు. నోటీసులిస్తే మండలంలో ఉన్న అక్రమ కనెక్షన్ దారులు అందరికీ ఇవ్వాలి, మేమే తప్పు చేశామా? అని అక్రమ కనెక్షన్ దారులు ప్రశ్నించే స్థాయికి అధికారులు దిగజారారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. అక్రమ కనెక్షన్ దారుల్లో కొందరికి ఒక న్యాయము మరికొందరికి ఇంకొక న్యాయమా అని నోటీసు బాధితులు ప్రశ్నిస్తున్నారు. అధికారులు కూడా పత్రికల్లో వచ్చిన కథనాల ప్రాప్తికి మేము దాడులు చేస్తున్నాము అనడం ఎంతవరకు సమంజసం అని పత్రిక విలేకరులు కూడా మండిపడుతూ ప్రశ్నిస్తున్నారు. ఈ విషయమై అధికారులు తక్షణమే స్పందించి. ఇకనైనా విద్యుత్ శాఖ అక్రమ కనెక్షన్ లను రెగ్యులర్ చేసే విధంగా చర్యలు చేపట్టాలని, విద్యుత్ చౌర్యం జరక్కుండా, ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొట్టకుండా చూడాలని మండల ప్రజానీకం కోరుతున్నారు. వివరణ : విద్యుత్ శాఖ ఏఈ దివాకర్ ప్రతి గ్రామంలో రైతుల అక్రమ విద్యుత్ కనెక్షన్లు ఉండడం వాస్తవమే. వారిని క్రమబద్ధీకరణ చేసే విధంగా చర్యలు తీసుకుంటాం.

అమృత బయో సీఎన్‌జీ ఫ్యాక్టరీ ఏర్పాటుకు శంకుస్థాపన

విశాలాంధ్ర - వంగర : వంగర మండలంతలగాం గ్రామం వద్ద ఏరువాక కార్యక్రమంను నూతనంగా ఏర్పాటుకు అమృత శ్రీ బయో సీఎన్జీ ఫ్యాక్టరీ పనులునకు ఎండి డాక్టర్ గార రవి ప్రసాద్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ముందుగా ఎద్దులతో, ట్రాక్టర్తో ఏరువాక కార్యక్రమాన్ని చేపట్టారు. ఆయన మాట్లాడుతూ600 ఎకరాలలో సుమారు 100 కోట్ల రూపాయలతో కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ ప్రాజెక్టు చేపడుతున్నట్లు తెలిపారు. రైతులకు అదనపు ఆదాయంతో పాటు వ్యవసాయ రంగం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని బయో సీఎన్జీ ప్లాంట్ ఏర్పాటు చేయబో తున్నట్లు తెలిపారు.ఆయనతో పాటు ఆయన సతీమణి డాక్టర్ సూర్యశైలజ ఇరువు రుమాట్లాడుతూ వంగర మండలం తలగాం శివ్వాం రెవెన్యూ గ్రామాల పరిధిలో అమృత శ్రీ బయో సి.ఎన్.జి ప్లాంట్ ఏర్పాటు చెయ్యడం చాలా సంతోషంగా ఉందిని, రైతులకు అదనపు ఆదాయ మార్గాలు సమకూర్చే విధంగా వంగర మండల పరిధిలో ఈ బృహత్తర కార్యక్రమం చేపట్టబోతున్నామని వివరించారు. వ్యవసాయ రంగంలో రైతులు రోజురోజుకు ఆర్థికంగా చితికి పోతున్నారని వ్యవసాయ రంగానికి అనుగుణంగా ఇలాంటి పరిశ్రమలు తీసుకొస్తే వ్యవసాయ రంగం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందన్న దృక్పథంతో ఈ బయో సీఎన్జీ ప్లాంట్ ఏర్పాటు చేయబోతున్నామ న్నారు. ఇందులో భాగంగానే రైతులకు వ్యవసాయ రంగా అభివృద్ధికి దోహదపడే ఈ ప్లాంట్లను నెలకొల్పడానికి మీ అందరూ సహాయ సహ కారాలు చాలా అవసరమని రైతులను కోరారు. ఈ సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల మాజీ ఏఎంసీ చైర్మన్ పైల వెంకట రమణ రైతులు కిమిడి ఉమామహేశ్వర రావు, తోటపల్లి వైస్ చైర్మన్ ఆ లుబిల్లి కిషోర్ కొండ చాకరాప ల్లిమాజీఎంపీటీసీ బెవర రమేశ్ నాయుడుతదితర రైతులు మాటా డుతూ ఈ ప్లాంట్ ఏర్పాటు చేయడం వల్ల మా అందరికీ చాలా సంతోషంగా ఉందని మేము అందరం మీకు సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామఅందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తలగాం, శివ్వాం, ఋషింగి,రాజులగుమ్మడ,తదితర గ్రామాల రైతులు పాల్గొన్నారు.

ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కోండ్రు

విశాలాంధ్ర - రాజాం : మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజక వర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ ముస్లిం సోదర, సోదరీ మణు లందరికీ రంజాన్ శుభా కాంక్షలు తెలిపుతూ పత్రికా ప్రకటన విడుదల చేశారు.ఈ పవిత్ర రంజాన్ పర్వదినాన్ని శాంతి, పరస్పర సహకారం, ఐకమత్యంతో జరుపుకోవాలని కోరారు.కూటమి ప్రభుత్వం తోనే ముస్లింమైనార్టీలకు సంక్షేమం జరుగుతుందన్నారు. ముస్లిం ల్లో చాలా మంది పేదలు ఉన్నారని గుర్తించి, దేశంలోనే మొదట సారిగా స్వర్గీయ ఎన్టీఆర్ 1986లో కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి నిధులు కేటాయించిన ఘనత ఒక్క తెదేపా దేనని గుర్తు చేశారు. ఇప్పటికే 45 కోట్లు విడుదల చేయడం జరిగిందని అన్నారు. మసీదులకు గౌరవ వేతనం కొనసాగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ముస్లింలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.

సేవా కార్యక్రమాలు అభినందనీయం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : మహిళా సాధికారత కోసం మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ చారిటబుల్ ట్రస్ట్ అనేక సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని విజయనగరం శాసన సభ్యురాలు పూసపాటి అదితి గజపతిరాజు అన్నారు. విజయనగరం జిల్లా కేంద్రంలో ఉన్న మలబార్ గోల్డ్ డైమండ్ షోరూమ్ లో సోమవారం 36 మంది పేద విద్యార్థులకు 3 లక్షల 30 వేల రూపాయల ఉపకార వేతనాలను ఎమ్మెల్యే అదితి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద విద్యార్థులకు మలబార్ గోల్డ్ ఇలాంటి సహాయ సహకారాలు అందించి వారికి అండగా నిలవడం హర్షించదగ్గ విషయం అన్నారు. మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాల న్నారు. విద్యార్థినిలు బాగా చదువుకొని ఉన్నతమైన స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సిఏ జోన్ హెడ్ ఫెబిన్, విజయనగరం షోరూం హెడ్ జుమ్రత్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం ఢీ కొనడంతో వ్యక్తి మృతి

విశాలాంధ్ర - గంట్యాడ : మండలమునకు చెందిన కొటారు పల్లి గ్రామ చిరు వ్యాపారి కురిమిశెట్టి కృష్ణ ఆది వారం రాత్రి తన దుకాణ మును మూసివేసి ఇంటికి నడుచుకుంటూ వెళుతున్న సమయంలో విజయనగరం వైపు వెళ్లే ద్విచక్ర వాహనం ఢీకొనడం వల్ల పడిపోయి బలమైన గాయము తగిలినది వెంటనే చికిత్స ప్రాప్తి కొరకు 108 వాహనంలో విజయనగరంజిల్లా కేంద్ర ఆస్పత్రికి విజయనగరం తరలించారని ఎస్ఐ సాయికృష్ణ తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడని తెలిపారు.

భక్తిశ్రద్ధలతో రంజాన్ పండుగ

విశాలాంధ్ర - గొలుగొండ : గొలుగొండ మండలం మేజర్ పంచాయతీ ఏ ఎల్ పురం గ్రామంలో సోమవారం ముస్లింలు భక్తిశ్రద్ధలతో రంజాన్ పండుగను అత్యంత పవిత్రంగా నిర్వ హించారు. ప్రతి ఒక్కరు నూతన వస్త్రాలు ధరించి మసీదులో ప్రత్యేక ప్రార్థన లు చేశారు. అనంతరం అందరూ ఒకరికొకరు ఆలింగం చేసుకొని శు భాకాంక్షలు తెలియజేసు కున్నారు. అంతకుముందు ముస్లిం మత పెద్దలు ఎండి కరీముల్లా రంజాన్ విశిష్టత గురించి విపులంగా వివరించారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని మసీదు వద్ద సందడి వాతావరణం నెలకొంది. ఈ వేడుకల్లో చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ముస్లింలు పాల్గొన్నారు.

శ్రీరామ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నవమి వేడుకలు

విశాలాంధ్ర - లక్కవరపుకోట : మండలంలోని శ్రీరాంపురం గ్రామంలో గల ప్రముఖ సేవా సంస్థ శ్రీ రామ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తెన్నేటి సుబ్బారావు, సెట్లర్ వడ్లమాని శేషావతారం, కార్యదర్శి వేదుల మధురవాణి వ్యవస్థాపకులు, ప్రముఖ న్యాయవాది వేదుల సోమేశ్వరరావు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహాలను గోమాతతో కలిసి గ్రామంలో భక్తుల కోలాహలంగా ఊరేగించారు.. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త లక్కవరపుకోటకు చెందిన రాజు మాస్టారు పంచాంగ శ్రవణం చేసి రాశి ఫలాలను భక్తులకు వివరించారు. అనంతరం ఆచార్య కందాల కనకమహాలక్ష్మికి రామాయణ బాలకాండ ప్రవచనం తర్వాత కొలచిన కళ్యాణి భాగవతార్ చే శ్రీరామ కళ్యాణం హరికథ వంటి కార్యక్రమాలు భక్తి ప్రపత్తులతో సాగాలి ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఉగాది ఏప్రిల్ 6 శ్రీరామనవమి వరకు గ్రామంలో ప్రతిరోజు ఆధ్యాత్మిక పౌరాణిక కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. నవమి నాడు శ్రీరాముని కళ్యాణం జరిపించి భారీ అన్న సమరాధన కార్యక్రమము నిర్వహిస్తామని తెలిపారు.

ఘనంగా ఉగాది వేడుకలు

విశాలాంధ్ర - కొత్తవలస : శ్రీ విశ్వావసు నామ సవంత్సర ఉగాది వేడుకలు కొత్తవలస మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని పలు దేవాలయాల్లో వేద పండితులు భక్తిశ్రద్ధలతో పంచాంగశ్రవణ కార్యక్రమం చేపట్టారు. షడ్రుచుల గల ఉగాది పచ్చడిని పంచిపెట్టారు. తెలుగు నూతన సంవత్సరం ఏడాది అంతా శుభం జరగాలంటూ వివిధ గ్రామాల్లో చిన్నా..పెద్దలంతా నూతన వస్త్రాలను ధరించి ఆలయాలను దర్శించారు. అలాగే కొత్తవలస మేజర్ పంచాయతీ పరిధి పాతసుంకరపాలెం గ్రామంలో శ్రీ సిద్ధి వినాయక యువజన సంఘం కమిటీ పెద్దలు పెదిరెడ్ల సూరిబాబు, బెహరా విష్ణు, పెదరెడ్ల కనకరావాలు, అధ్యక్షులు జమ్మల రవి ప్రధాన కార్యదర్శి లెంక ఈశ్వరరావు కోశాధికారి లెంక శ్రీను తదితరుల ఆధ్వర్యంలో బంగారమ్మ తల్లి గుడి ప్రాంగణంలో ఉగాది పచ్చడి పంచుతూ ప్రతి సంఘ సభ్యుడుకి స్వీట్ ప్యాక్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం మరింత అభివృద్ధి చెందాలని గ్రామ అభివృద్ధికి సంఘం పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బెహరా నాగేశ్వరరావు, లెంక ఈశ్వరరావు, బెహర పరమేశ్వరరావు, హరిబాబు, పెదిరెడ్ల సన్యాసి పాత్రుడు, సంఘం ఉపాధ్యక్షులు టీం లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

అందరికీ మంచి జరగాలి : వైసీపీ జిల్లా ప్రచార అధ్యక్షులు వలిరెడ్డి

విశాలాంధ్ర - చీపురుపల్లి : చీపురుపల్లి నియోజకవర్గంలో ప్రజలం దరకు ఈ ఏడాది మంచి జరగాలని చీపురుపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా ప్రచార అధ్యక్షులు వలి రెడ్డి శ్రీనివాస్ నాయుడు అన్నారు. ఉగాది సందర్భంగా స్థానికంగా పూజలు నిర్వహించి అందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలకు ఏడాది సుఖసంతోషాలు కలగాలని ప్రధానంగా రైతులు ఆనందంగా జీవించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మీసాల వరహాల నాయుడు, స్కూల్ కమిటీ అధ్యక్షులు గవిడి సురేష్, నియోజకవర్గం సోషల్ మీడియా కో - కన్వీనర్ ప్రభాత్ కుమార్, వైస్సార్సీపీ నాయకులు పాండ్రంనికి వాసు, కర్రోతు ప్రసాద్, బొంతు తిరుపతి, కోసూరు ప్రసాద్, మంగరాజు, మహంతి మురళి, పొడిమిటివలస గణేష్, దబ్బాడ ఆనంద్, వెంకీ, జన, తదితరులు పాల్గొన్నారు.

2న నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి : ఫ్యాప్టో

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ఈ నెల 2న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగే నిరసన కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యా యులంతా పాల్గొనాలని ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య చైర్మన్ పి.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక దాసన్నపేట వద్ద ఉన్న ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో పి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు తక్షణమే 30% ఐఆర్ ప్రకటించాలని పిఆర్సి కమిటీ నియామకం చేపట్టాలన్నారు. పెండింగ్‌లో ఉన్న మూడు డిఏలను చెల్లించాలని పిఆర్సి ఎరియర్స్ ను సరెండర్ లీవ్ బకాయిలు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు కె.జోగారావు, సూరిబాబు, ఏపీటీఎఫ్ నాయకులు పి దామోదర నాయుడు ,యుటిఎఫ్ఈ శ్వరరావు, ఏపీటీఏ నాయకులు భాస్కరరావు, వెంకటరమణ తదితర ఉపాధ్యాయ సంఘం నాయకులు పాల్గొన్నారు.

అవిశ్వాస తీర్మానం పెట్టండి మద్దతు ఇస్తాం : వైకాపా కౌన్సిలర్లు

విశాలాంధ్ర - బొబ్బిలి : స్థానిక మున్సిపల్ చైర్మన్ పదవిపై అవిశ్వాస తీర్మానం పెట్టడానికి వైకాపా కౌన్సిలర్ సభ్యులు గత కొంతకాలంగా ప్రస్తుత చైర్మన్ సావు వెంకట మురళి కృష్ణారావుపై గరంగరంగా ఉన్నారు. అందులో భాగంగానే చైర్మన్‌పై విశ్వాస తీర్మానం పెట్టడానికి టిడిపి రాష్ట్ర మాజీ మంత్రి టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జోన్ 2 కో ఆర్డినేటర్, ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ సుజయ్ కృష్ణ రంగారావును బొబ్బిలి మున్సిపాలిటీ వైసీపీ కౌన్సిలర్స్ తమ పార్టీకి చెందినబొబ్బిలి మున్సిపాలిటీ ప్రస్తుత చైర్మెన్ సావు వెంకట మురళీకృష్ణ రావు ఆ పదవికి ఏమాత్రం అర్హుడుకాదాని సుజయ్ కృష్ణ రంగారావుకి వైసీపీ కౌన్సిలర్లు తెలిపారు. చైర్మన్ అసమర్థతతో మున్సిపాలిటీలో అభివృద్ధి పూర్తిగా పడకేసిందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ, చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు సిద్ధంగా ఉన్నామని సుజయ్ కృష్ణ రంగారావుకి వైసీపీ కౌన్సిలర్స్ తెలిపారు. ప్రస్తుత తెలుగుదేశం ప్రభుత్వం బొబ్బిలి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరిస్తున్నా, చైర్మన్ అడ్డుపడటంతో అభివృద్ధి నిలిచిపోయిందని సుజయ్ కృష్ణ రంగారావు కు చెప్పిన వైసీపీ కౌన్సిలర్స్. చైర్మన్ వైఖరితో మున్సిపాల్టీలో సమస్యలు నెలకొన్నాయని, ప్రజలు ఇబ్బంది పడుతున్నారని సుజయ్ కృష్ణ రంగారావుకు వైసీపీ కౌన్సిలర్స్. సుజయ్ కృష్ణ రంగారావు కు తెలిపారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని చైర్మన్‌గా ఎన్నుకునేందుకు తామంతా భేషరతుగా మద్దతు ఇస్తామని స్పష్టం చేసిన వైసీపీ కౌన్సిలర్స్.

ఘనంగా రంజాన్ వేడుకలు

విశాలాంధ్ర - జామి : మండలంలోని జామిలో రంజాన్ వేడుకలను ముస్లిం సోదరులు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచి స్థాని పోలీస్ స్టేషన్ పక్కనే ఉన్న మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేసారు. మండలంలోని ముస్లిం కుటుంబాలు అధిక సంఖ్యలో తరలి రావడంతో రోజంతా సందడిగా గడిపారు. ఒకరికొకరు ఆలింగనం చేసుకుని శు భాకాంక్షలు తెలియజేసారు. జామిలోని పలువురు ముఖ్యనేతలు, గ్రామ పెద్దలు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

పన్నులు చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించండి

మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి

విశాలాంధ్ర - బొబ్బిలి : పట్టణ ప్రజలు సకాలంలో మున్సిపల్ కి చెల్లించవలసిన అన్ని రకాల పన్నులు చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి పిలుపునిచ్చారు. నేటితో ఆర్థిక సంవత్సరం ముగుస్తుండడంతో ఇంకను ఇంటి పన్నులు మరియు ఖాళీ స్థలాల పన్నులు చెల్లించాల్సిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ కమిషనర్. రామలక్ష్మి కోరారు. నేడు ఆఖరి రోజు కావడంతో పురపాలక సంఘ కార్యాలయ సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది ఉదయం 6 గంటల నుండి ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తూ పన్నులు వసూలు చేస్తున్నారు. ఇంకనూ చెల్లించవలసిన వారు పురపాలక సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ నేటి అర్ధరాత్రి 12.00 గంటల వరకు అందుబాటులో ఉంటుందని నేటి అర్ధరాత్రి తో ప్రభుత్వం వారు కల్పించిన 50 శాతం వడ్డీ మాఫీ అవకాశాన్ని వినియోగించుకుని వెంటనే పన్నులు చెల్లించాలని కోరారు.

త్రాగినీటి బోర్లు ఏర్పాటుకు శంకుస్థాపన

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట : మండలంలోని పెదపూడి గ్రామపంచాయతీ పరిధిలో చిన్నయ్యపాలెం, వంగిడి, రాజుపాలెం, ఎస్ ఎల్ నగరం గ్రామాలలో స్థానిక శాసన సభ్యులు కేఎస్ఎన్ఎస్ రాజు ఆదేశాలతో విశాఖ డైరీ డైరెక్టర్ గేదల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎంపీపీ దాడ వరపు నాగేశ్వరి దేవి నిధులతో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గోకివాడ కోటేశ్వర రావు కోరిక మేరకు 10 త్రాగునీటి బోర్లకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా గేదల సత్యనారాయణ మాట్లా డుతూ వేసవి ఎద్దడిని దృష్టిలో పెట్టుకొని ప్రజల అవసరాల మేరకు త్రాగునీటి సరఫరాకు ఎటు వంటి ఆటంకం లేకుండా చేస్తున్న ఎమ్మెల్యే రాజును అపరభగీరథుడిగా కీర్తించారు కార్య క్రమంలో మండలంలోని పలువురు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఘనంగా చైతన్య భారతి ఉగాది వేడుకలు

విశాలాంధ్ర - గజపతినగరం : స్థానిక సాహితీ సాంస్కృతిక సంస్థ చైతన్య భారతి 312 వ సభలో భాగంగా శ్రీ విశ్వా వసు నామ సంవత్సర ఉగాది వేడుకలు లైన్స్ ట్రస్ట్ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సభకు చైతన్య భారతి అధ్యక్షులు బుద్ధరాజు వెంకట శ్రీరామ్, రాంజీ రాజు అధ్యక్షతన జరిగిన ఈ సభలో ముఖ్య అతిథులుగా అవగాహన చక్రవర్తి బిరుదాంకితులు గజపతినగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉపన్యాసకులు శ్రీనివాసరావు మరో ముఖ్య అతిథి స్థానిక పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జీవివి రమణ పాల్గొని మాట్లాడుతూ చైతన్య భారతి సాహితీ సాంస్కృతిక సంస్థ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిరంతరం కూడా కొనసాగిస్తూ ప్రపంచ స్థాయిలో ప్రపంచ తెలుగు మహాసభలలో ఉత్తమ సాహితీ సంస్థగా వెలుగొంది బంగారు పత కమును సాధించి గజపతినగరం కేంద్రంగా పనిచేయడం గొప్ప విశేషమని కొనియాడారు. కవులు ప్రస్తుత సమాజానికి ఉపయోగపడే విధంగా తమ రచనలను చేయాలని సామాజిక చైతన్యం కలిగిస్తూ చెడు మార్గాలలో వ్యసనాలకు బానిసలు అవుతున్న వంటి యువతకు మేల్కొలిపే విధంగా కవులు తమ రచనలను కొనసాగించాలని, మరో ముఖ్య అతిథి మరడాన శ్రీనివాసరావు లు హితువు పలికారు శాస్త్ర సాంకేతిక రంగాల్లో దూసుకుపోతున్న భారతదేశం ఇంకా గ్రామీణ ప్రాంతాల్లో మూఢనమ్మకాలతో వెనుకబాటు తనంతో కొట్టుమిట్టాడుతుందన్నారు. దానికి అనుగుణంగా గ్రామీణ ప్రాంతాల్లో గిరిజన ప్రాంతాల్లో చైతన్యం కలిగించే విధంగా కవులు రచనలు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో పేరు పొందిన కవులు తమ రచనలు కవిత్వం ద్వారా ఉగాది కవి సమ్మేళనానికి నిండు ధనాన్ని అందించారు. అనంతరం వేదమూర్తులైన ఆకొండి చంద్రమౌళి పంచాంగ శ్రవణంతో ప్రారంభమైన సభలో ఏపీలో ప్రముఖ పేరు పొంది జాతీయ జూరి అవార్డు విజేత వెంకట బైరిపురం గ్రామానికి చెందిన గంట జ్యోతి బృందం జానపద కళారూపం, జమ్ముకుల బుర్రకథ కళారూపం స్థానిక ప్రజలను విశేషంగా కట్టుకుంది. ఈ కార్యక్రమంలో పరిసర ప్రాంత ప్రజలు కవులు ఉపాధ్యాయులు లయన్స్ ట్రస్ట్ చైర్మన్ బెల్లాన లక్ష్మీ నరేన్ చైతన్య భారతి జీవిత గౌరవ అధ్యక్షులు వి కృష్ణారావు చైతన్య భారతి పూర్వ అధ్యక్షులు జి లక్ష్మణరావు బెహరా నాగభూషణం పొట్ట రామారావు ఎం పద్మావతి తదితరులు పాల్గొన్నారు. చైతన్య భారతి ప్రధాన కార్యదర్శి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు డాక్టర్ బొంతల కోటి శంకర్రావు సభా కార్యక్రమ నిర్వహణ ఈ కార్యక్రమం విజయవంతమైంది.

జిల్లా ఇంచార్జ్ మంత్రి రవీంద్రను మర్యాద పూర్వకంగా కలిసిన కొయిలాడ కమల్

విశాలాంధ్ర - యన్.రాయవరం : అనకాపల్లి జిల్లా ఇంచార్జ్ మంత్రి రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ను టిడిపి నాయకులు నియోజకవర్గ వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి కొయిలాడ కమల్ మర్యాదపూర్వకంగా కలిశారు విశాఖపట్నంలోని ఎయిర్ పోర్ట్‌లో కలిసి పుష్పగుచ్ఛం అందించి పలు విషయాలపై మాట్లాడారు.

గొర్ల సీతారాంపురంలో పల్లె నిద్ర

విశాలాంధ్ర - బొబ్బిలి : నేరాలు అదుపునకు ప్రజల పోలీస్ శాఖ సిబ్బందికి సహక రించాలని నేరం రహిత, మత్తు పదార్థాలు రహిత సమాజం కోసం నేటి యువత కృషి చేయాలని కోరారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వకుల్ జిందాల్ ఆదేశాలు మేరకు పట్టణ సీఐ సతీష్ కుమార్ గొర్లె సీతారాంపురం గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమంలో నిర్వ హించారు. అందులో భాగంగానే భాగంగా గ్రామంలో అన్ని వీధులు తిరిగి, గ్రామ ప్రజలుతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పట్టణ సీఐ మాట్లాడుతూ సైబర్ క్రైమ్, రోడ్ సేఫ్టీ, సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేయుట, మాదకద్రవ్యాలు రహిత సమాజం కోసం కృషి చేయాలని కోరారు.

వివాదస్పద ఎస్ఐ దేవిపై చర్యలు తీసుకోవాలి

- భూవివాదంలో పక్షపాత వైఖరికి నిరసనగా బాధితుల ఆందోళన
- సీఐ చొరవతో ఆందోళన విరమించిన బాధితులు

విశాలాంధ్ర - వేపాడ : మండలంలోని వల్లంపూడి ఎస్సై బొడ్డు దేవి వివాదాలకు కేంద్ర బిందువుగా మారారు. ఇప్పటికే గుడివాడలో జరిగిన గొడవలకు సంబంధించి ఎస్సైపై కేసు నమోదు కాగా తాజాగా ఆమె మరో వివాదంలో చిక్కుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళ్తే మండలంలోని బానాది శివారు ఎం.సింగవరం గ్రామానికి చెందిన మైచర్ల అప్పన్నదొర(అయ్య)వేపాడ శివారు బక్కునాయుడుపేట గ్రామానికి చెందిన చప్ప దేముదుల మధ్య నెలకొన్న భూవివాదంలో వ్రేళ్ళు పెట్టిన ఎస్సై సమస్య పరిష్కరించాల్సింది పోయి అడ్డగోలుగా ఒక పార్టీ పక్కన కొమ్ము కాయడంతో వారిద్దరి మధ్య కొట్లాటకు దారి తీసింది.ఈ కొట్లాటలో ఎం.సింగవరం గ్రామానికి చెందిన మైచర్లజయమ్మ, భారతి, అప్పన్నదొరలపై చప్ప దేముదు కుటుంబానికి చెందిన చప్పరాము,కోన దేవి, చప్పపాపమ్మ, గొంప బంగారమ్మ,కోన చిన్నమ్ములు,పిన్నింటి అప్పలకొండ తదితరులు వెంట తెచ్చుకొన్న పారతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు.ఈ సంఘటనలో గాయపడిన వారిని పట్టించుకోకుండా బోజంకివానిపాలెంలో తీర్థం ఉందని వెళ్లిపోవడంతో సీఐకి ఫోన్ చేసి విషయం చెప్పగా యుద్ధప్రాతిపదికన పోలీసుల ద్వారా ఎస్ కోట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించడంతో ప్రమాదం తప్పింది.కాగా ఎస్సై దేవి ప్రత్యర్థి వర్గంతో చేతులు కలపడం తమను దుర్భాషలాడడంతో పాటు బాధితులమైన మాపై రౌడీ షీట్ ఓపెన్ చేస్తామని బెదిరించారని బాధితులు మైచర్ల జయమ్మ తదితరులు ఎస్సై తీరును ఎండగడుతూ జిల్లా కలెక్టర్, ఎస్పీలకు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు చేశారన్నది మనసులో పెట్టుకొని కేసును నీరు గార్చే ప్రమాదం ఉందని భావించిన బాధితులు భూవివాదం, కొట్లాట కేసుల్లో ఎస్సై బొడ్డు దేవి ఆమె ప్రమేయం లేకుండా మరో అధికారికి కేసుల దర్యాప్తును అప్ప గించాలని జిల్లా ఎస్పీ, డీఎస్పీ,సీఐ లకు వినతి పత్రాలు సమర్పించి నప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో సోమవారం బాధితులు వందమందిని వెంటబెట్టుకొని స్టేషన్ ముందు ఆందోళనకు దిగారు.ఎస్సై దేవి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ ఆమెపై వెంటనే చర్యలు తీసుకోవాలని,కేసుల దర్యాప్తు నుంచి ఆమెను తప్పించాలని కోరుతూ ఆందోళనకు దిగారు.సుమారు గంటసేపు ఆందోళన చేయడంతో కొంతసేపు ట్రాఫిక్ స్తంభించింది. విషయం తెలుసుకున్న ఎల్.కోట ఎస్సై నవీన్ పడాల్ బాధితుల వద్దకు వచ్చి ఆందోళన విరమించి స్టేషన్ లోకి వస్తే మీకు న్యాయం జరిగేలా చూస్తామని చెప్పారు.ఎస్సై దేవి ఉన్న స్టేషన్ లోకి తాము రావడం జరగని తేల్చి చెప్పడంతో సమీపంలోని వెలుగు కార్యాలయం వద్దకు రావలసిందిగా నచ్చజెప్పడంతో వారు అందుకు అంగీకరించారు.సీఐ అప్పలనాయుడు అక్కడకు వచ్చి బాధితుల గోడు సానుకూలంగా విన్నారు.మీరు కోరి నట్లుగా డిఎస్పీతో మాట్లాడి మీరు పెట్టిన కేసుకు సంబంధించి ఎస్సైను దర్యాప్తు నుంచి తొలగిస్తామని చెప్పడంతో బాధితులు అందుకు అంగీకరించారు. ఈ ఆందోళనలో బాధిత కుటుంబంతో పాటు బానాది గ్రామ సర్పంచ్ ఉపసర్పంచ్ లు కర్రి యశోద,కొట్నీ కృష్ణ, వల్లంపూడి ఉపసర్పంచ్ రుద్ర వెంకటరావు, కర్రి పెదనాయుడు,పాల సంఘం అధ్యక్షులు గళ్ళ రామచంద్రుడు మాష్టర్,గళ్ళ రాము మాష్టర్,నాయకులు నక్క రామునాయుడు,దుద్దు తాతారావు,గళ్ళ నరసింగరావు తదితరులతో సుమారు వందమంది మద్దతుదారులు పాల్గొన్నారు.